మూడో రోజూ తొమ్మిది గంటలు

అమోయ్ కుమార్‌ను విచారించిన ఈడీ

విచారణకు అందుబాటులో ఉండాలని ఆదేశాలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

భూముల బదిలీల్లో భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల మాజీ కలెక్టర్, ప్రస్తుత పశుసంవర్ధక శాఖ సహాయక కార్యదర్శి అమోయ్ కుమార్‌ను శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు 9 గంటల పాటు సుదీర్ఘంగా విచారించారు. మూడోరోజు సైతం ఆయన రంగారెడ్డి జిల్లా నాగారం, అబ్దుల్లాపూర్ మెట్‌లో భూదానయజ్ఞ భూములు, అసైన్డ్ భూములు అక్రమంగా బదలాయింపులు జరిపినట్టు వచ్చిన ఫిర్యాదులపై ప్రధానంగా అధికారులు దృష్టి కేంద్రీకరించారు. ఈ సందర్భంగా ఎవరెవరికి ఈ భూములు బదలాయించారు? అందుకు ఎంతమేరకు వారి నుంచి డబ్బులు వసూలు చేశారు? కొన్నవారు ఎవరు? వారికి ఏ నిబంధనల మేరకు భూముల బదలాయింపులు జరిగాయి? మొదలైన కోణాల్లో అమోయ్ కుమార్‌ను ఈడీ అధికారులు ప్రశ్నించారని తెలిసింది. అలాగే, అమోయ్ కుమార్ జారీ చేసిన ఆదేశాలను కిందిస్థాయి రెవెన్యూ అధికారులు ఏ ప్రాతిపదికన అమలు చేశారు? వారు పాటించిన నిబంధనలు ఏమిటనే కోణంలో కూడా ఈడీ అధికారులు ఆరా తీస్తున్నట్టు సమాచారం. అమోయ్ కుమార్ నుంచి కొన్ని పత్రాలనూ సేకరించిన అధికారులు.. అందులో నుంచి కూడా కొన్ని ప్రశ్నలను సంధించినట్టు తెలుస్తున్నది. అమోయ్ కుమార్‌పై వచ్చిన ఆరోపణలపై గత మూడ్రోజులుగా నిజానిజాలను తేల్చటానికి ఈడీ అధికారులు తీవ్రంగా కృషి చేశారు. అందులో భాగంగా, చివరి రోజు ఆయనను రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కార్యాలయాలతో పాటు మరికొన్ని ప్రాంతాలకు కూడా తీసుకెళ్లి విచారించారు. అమోయ్ విచారణను దాదాపుగా ముగించిన అధికారులు.. అవసరమైతే భవిష్యత్తులో విచారణకు పిలుస్తాం, అందుబాటులో ఉండాలని ఆదేశించి పంపించారని తెలిసింది. ఈ విచారణలో భాగంగా.. ఈ ఆరోపణలు బయలుదేరిన సమయంలో అమోయ్ కుమార్ పర్యవేక్షణ కింద పని చేసిన కొందరు రెవెన్యూ అధికారులకు కూడా నోటీసులిచ్చి పిలిచేందుకు ఈడీ సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం.

విలీనాన్ని వేగవంతం చేయండి

రవాణాశాఖ మంత్రి, ముఖ్యకార్యదర్శికి

టీజీఎస్ఆర్టీసీ జేఏసీ వినతి

టీఎన్‌జీవో నేతలతో భేటీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీన ప్రక్రియను వేగవంతం చేయాలని టీజీఎస్ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, విలీన ప్రక్రియ అధ్యయనం కోసం నియమితులైన రవాణాశాఖ ముఖ్యకార్యదర్శి వికాస్‌రాజ్‌లకు శుక్రవారం వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీఎన్‌జీవో) జేఏసీ చైర్మెన్ వీ జగదీశ్వర్, జనరల్ సెక్రటరీ ఏ శ్రీనివాసరావుతో భేటీ అయ్యారు. ఆర్టీసీ విలీన ప్రక్రియపై చర్చించారు. భవిష్యత్ ఆందోళనల్లో టీఎన్‌జీవో సహకారాన్ని అభ్యర్థించారు. సమావేశంలో టీజీఎస్ఆర్టీసీ జేఏసీ చైర్మెన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మెన్ ఎమ్ థామస్‌రెడ్డి, కన్వీనర్ ఎమ్‌డీ మౌలానా, కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బీ యాదగిరి, ఎమ్ఏ మాజీద్, వీ బాబు, జీ రాములు పాల్గొన్నారు.

నగరంలో భారీగా డ్రగ్స్ పట్టివేత

రెండు వేర్వేరు కేసుల్లో ఐదుగురి అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో డ్రగ్స్ సరఫరా అవుతున్నాయన్న సమాచారంతో హైదరాబాద్ నార్కోటెక్ బృందాలతోపాటు కంచన్‌బాగ్, హుమాయూన్ నగర్ పోలీసులు ప్రత్యేక దాడులను కొనసాగించారు. రెండు వేర్వేరు కేసుల్లో కేరళకు చెందిన డ్రగ్స్ సరఫరా దారులతోపాటు మరో ముగ్గురు డ్రగ్స్ సరఫరాదారులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.13లక్షల విలువగల 80గ్రాముల ఎండీఏంఏ, 10 ఎల్ఎస్‌డీ, మూడు సెల్‌ఫోన్లు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నగర సీపీ సీవీ ఆనంద్ బంజారాహిల్స్‌లోని సీసీసీలో ఏర్పాటుచేసిన సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. నాంపల్లికి చెందిన ఎండీ ఇమ్రాన్, చందానగర్‌కు చెందిన కె.నవీన్ గంజాకు అలవాటు పడ్డారు. ప్రయివేటు ఉద్యోగాలు చేసే వీరికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. ఈ క్రమంలో కేరళకు చెందిన నందకుమార్.. బెంగళూరులో ఉంటూ డ్రగ్స్ సరఫరా చేస్తున్న విషయం తెలుసుకున్న నిందితులు అతన్ని సంప్రదించారు. నగరంలో డ్రగ్స్ సరఫరా చేయాలని నిర్ణయించుకున్న వారు.. నందకుమార్ దగ్గర తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక ధరలకు నగరంలో విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న నార్కోటెక్ బృందాలు కంచన్‌బాగ్ పోలీసులతో ప్రత్యేక నిఘా వేశారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. ఇమ్రాన్‌పై నాంపల్లి తోపాటు తదితర పోలీస్‌స్టేషన్లలో కేసులున్నాయని, పలుసార్లు జైలుకెళ్లొచ్చాడని సీపీ తెలిపారు.

2016లో స్టుడెంట్ వీసాపై ఇండియాకు..

మరో కేసులో నార్కోటెక్ బృందాలు, హుమాయూన్ నగర్ పోలీసులు ప్రత్యేక నిఘా వేసి ఎండీ అబ్దుల్ రెహమాన్ అనే నిందితుడిని అరెస్టు చేశారు. సుడాన్‌కు చెందిన నిందితుడు 2016లో స్టూడెంట్ వీసాపై ఇండియాకు వచ్చాడు. టోలీచౌకీలో నివాసముంటూ స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు పూర్తిచేశాడు. ఆ తర్వాత 2017లో సుడాన్‌కు వెళ్లిన నిందితుడు తిరిగి 2018లో ఇండియాకు వచ్చాడు. యూపీలో బీసీఏ పూర్తి చేసి తిరిగి సుడాన్‌కు వెళ్లాడు. అక్కడి నుంచి 2024లో తిరిగి హైదరాబాద్‌కు వచ్చిన నిందితుడు టోలీచౌకీలో నివాసముంటూ జల్సాలకు అలవాటు పడ్డాడు. డ్రగ్స్‌ను అలవాటు చేసుకుని సరఫరా చేయడం మొదలు పెట్టాడు. సమాచారం అందుకున్న నార్కోటెక్ బృందాలు హుమాయూన్ నగర్ పోలీసులతో కలిసి నిందితుడిని అరెస్టు చేసినట్టు సీపీ తెలిపారు.

నేడు సెక్స్ వర్కర్ల హక్కులపై సమావేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్వచ్ఛంద సేవా సంస్థ సాథి సహకారంతో తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నేడు సెక్స్ వర్కర్ల హక్కులపై సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు అథారిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 26న హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో నిర్వహించే రాష్ట్ర స్థాయి కన్సల్టేషన్ సమావేశాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ప్రారంభించనున్నారు.

ప్రజావాణికి 509 అర్జీలు

- డబుల్ బెడ్రూం ఇండ్ల కోసమే ఎక్కువ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమానికి 509 దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు, ప్రజావాణి ఇన్‌చార్జి డాక్టర్ జి.చిన్నారెడ్డి, నోడల్ అధికారి దివ్య దేవరాజన్ వాటిని స్వీకరించారు. అవసరం మేరకు అధికారులకు ఫోన్ చేసి అర్జీదారుల సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొత్తం 509 అర్జీలలో మైనారిటీ సంక్షేమ శాఖకు సంబం ధించి 200 అర్జీలు అందాయి. అందులో డబుల్ బెడ్‌రూ మ్ ఇండ్ల కోసమే ఎక్కువ ఉన్నాయి. రెవెన్యూ శాఖకు 76, విద్యుత్ శాఖకు 57, పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖకు 35, ప్రవాసీ ప్రజావాణి కార్యక్రమానికి ఐదు, ఇతర శాఖలకు సంబంధించి 136 దరఖాస్తులు ప్రజావాణి కార్య క్రమానికి వచ్చాయి.

In the court of Dr. Neera Bharihoke
District Judge, Comm. Court-06, South-East
Room No. 23, Block-I, Saket Courts, New Delhi
NOTICE FOR PUBLICATION
(ORDER 5, Rule 20 of the CPC)
CS (COMM) No. 393/2020
Group SEB India Pvt. Ltd.
Versus
M/s Chennai Steel And Home Appliances And Ors.
To,
D-1 M/s Chennai Steel And Home Appliances (Partnership Firm), Through Its Partners
S.No. 16-2-681/A/1, Beside Bajaj Electronic, Malakpet, Hyderabad-500036, (Opp. Tirumala Bank)
D-2. Mohammad Azeemuddin
Partner of M/s Chennai Steel And Home Appliances
S.No. 16-2-681/A/1, Beside Bajaj Electronic, Malakpet, Hyderabad-500036, (Opp. Tirumala Bank)
D-3. Mohd. Sahib Alias Ameer Pasha
Partner of M/s Chennai Steel And Home Appliances
S.No. 16-2-681/A/1, Beside Bajaj Electronic, Malakpet, Hyderabad-500036, (Opp. Tirumala Bank)
D-4. Mohd. Naseerudin
Partner of M/s Chennai Steel And Home Appliances
S.No. 16-2-681/A/1, Beside Bajaj Electronic, Malakpet, Hyderabad-500036, (Opp. Tirumala Bank)

Whereas Plaintiff has instituted the above Suit for Recovery against the defendants. You are hereby summoned to appear in this Court in person or by a pleader on 30-11-2024 at 10.00 O'clock, to answer the same, failing which the suit will be disposed of Ex-parte. GIVEN under my hand and seal of the Court, this 14-10-2024.
Note:- Defendant is informed to file WS of Truth and Affidavite of Admission and Denial of Documents within a period of 30 days from the date of receipt of summons with advance copy to the plaintiff and filling of WS in commercial suit in 120 days period is mandatory and no extension can be granted.
Sd/
Seal District Judge, Comm. Court-06, South-East
Saket Courts, New Delhi

SOUTH INDIAN Bank
బ్రాంచ్ చిరునామా: ద సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, సికింద్రాబాద్ బ్రాంచ్, రామాలయ బిల్డింగ్, ఎస్‌డీ రోడ్, సికింద్రాబాద్-500003.,
బ్రాంచ్ మెయిల్ ఐడి : br0246@sib.co.in

బ్యాంక్ వద్ద తనఖా పెట్టిన బంగారం వేలం కొరకు

ఎక్కడైతే, బంగారంపై రుణం పొందిన రుణగ్రహీతకు బకాయిలను చెల్లించాల్సిందిగా **ద సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచే సేల్ నోటీసు(లు) జారీ చేయబడినవి. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనారు. ఇక్కడ రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇస్తున్న ప్రకటన ఏమనగా, "ఏదైతే యథా ప్రాతిపదికన" & "ఏదైనా అక్కడే ప్రాతిపదికన" & "రికోర్స్‌లేని ప్రాతిపదికన" క్రింద సంతకం చేసినవారు బంగారు ఆభరణాల యొక్క కచ్చితమైన వేలంను ఆన్‌లైన్‌లో నిర్వహించెదరు. ఆన్‌లైన్ వేలంను https://egold.auctiontiger.net ద్వారా **01.11.2024న మ. 12:00 నుండి సా.03:00 వరకు** రుణగ్రహీత **శ్రీ. మోహన్‌లాల్ చౌదరి,**ఖాతా నెంబర్ **0246653000021029** కొరకు నిర్వహించెదరు.
మరింత సమాచారం కొరకు ఆక్షన్ టైగర్ **6352632523** పై సంప్రదించగలరు.
సం/- మేనేజర్,
ద సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

ANURAG UNIVERSITY
HYDERABAD, TELANGANA
SPOT ADMISSION NOTIFICATION FOR M.TECH & M.PHARM

M.Tech & MBA

Course	CSE	Stru.Engg.	VLSISD	Machine Design	PEED	
Shift - I	05	05	09	12	09	
Shift -II	07	07	-	-	-	

M.Pharmacy & Pharm-D (PB)

Course	Ph. Ceutics	Ph. Cology	Ph. Analysis	Industrial Ph	Pharma.D(PB)
Shift - 1	02	02	05	01	01

Interested candidates can attend the Spot Admissions with all original certificates and prescribed fee on **28-10-2024** between 9AM to 12PM in the college premises. Above seats will be filled as per Spot admission guidelines given by Convenor TGPGCET-2024.
Sd/- Director, Admissions
Inspiring Tomorrow

ప్రకటన

బ్యాగ్ పోయింది : ఒరిజినల్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్లతో బ్యాగ్ పోయింది శ్రీమతి శ్రీరామనేని సతీ సావిత్రి W/o విజయ్ కుమార్ బాబు శ్రీరామనేని, R/o H.No. 8-2-293/82/A/548/A/17, రోడ్ నెం:32, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ - 5000033, తెలంగాణ. ఒరిజినల్ 19.05.1998 నాటి రిజిస్టర్డ్ డాక్యుమెంట్లతో (ప్లాట్ నెం: 13, విశాఖపట్నం మండలానికి చెందిన ENDADA పంచాయతీలోని ENDADA రెవెన్యూ గ్రామం యొక్క S. Nos: 116/P, 120/P ద్వారా రిజిస్టర్డ్ చేయబడింది. (ప్రస్తుతం శాంతినికేతన్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ (B-18ర్ర) విశాఖపట్నం పేరుతో పిలువబడుచున్నది)) కూడిన నా బ్యాగ్ పోయింది. 10.06.2024 తేదిన ఆటోలో జూబ్లీహిల్స్ నుండి గచ్చిబౌలికి ప్రయాణిస్తున్నప్పుడు ఒరిజినల్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్లతో కూడిన నా బ్యాగ్ పోయింది. ప్రజలను అభ్యర్థిస్తూ, ఎవరైనా పైన పేర్కొన్న చిరునామాకు తిరిగి పోస్ట్ ద్వారా పంపగలరని లేదా పైన పేర్కొన్న మొబైల్ నంబర్: 9000434545కు కాల్ చేయమని మనవి.

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK)
కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: 29/1, మొదటి అంతస్తు, సర్ ఎం.ఎన్. కృష్ణారావు రోడ్డు, బసవనగుడి, బెంగళూరు-560004.
బ్రాంచ్ ఆఫీస్: సంగారెడ్డి శాఖ, ఎంఐజి-58, మొదటి అంతస్తు, ఫేజ్ 2, పి.ఆర్.పల్లి, బైపాస్ రోడ్, సంగారెడ్డి, సెల్: 7625079234
ఇ-మెయిల్: sangareddy@canfinhomes.com, CIN: L85110KA1987PLC008699

అనుబంధం-IV-A (రూల్ 8(6)లోని నిబంధనను పరిశీలించగలరు)

స్థిరాస్తుల విక్రయం కోసం సేల్ నోటీసు

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 తోపాటుగా చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రకారం ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల విక్రయం కోసం సేల్ నోటీసు జారీ చేయబడింది.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ఋణగ్రహీత/లు మరియు హామీదారుడు/లకు ప్రత్యేకించి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తనఖాపెట్టబడిన/ఛార్జ్‌చేయబడిన స్థిరాస్తిని **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, సంగారెడ్డి బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి వారు **భౌతికంగా** తమ స్వాధీనంలో తీసుకున్నారు, సదరు స్థిరాస్తిని తమరి వద్ద నుంచి **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారికి **షేక్ కరీం** మరియు **అహ్మదీ బేగం** వారి వద్ద 25-10-2024 నాటికి గల **బకాయి రూ.25,16,693/- (ఇరవై ఐదు లక్షల పదహారు వేల ఆరు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే)** తిరిగి రాబట్టుకునే క్రమంలో **"ఎక్కడ ఎలా ఉందో అదే విధంగా", "ఏదైతే ఉన్నదో అదే", "ఏదైతే అక్కడ ఉన్నదో అదే"** ప్రాతిపదికన **02-12-2024** తేదీన ఇ-వేలం నిర్వహించి విక్రయించనున్నారు. రిజర్వ్ ధర **రూ.27,50,000/- (ఇరవై ఏడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)** మరియు ధరావత్తు **రూ.2,75,000/- (రెండు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు మాత్రమే).**

స్థిరాస్తి వివరణ:
సంగారెడ్డి, సోమేశ్వరవాడ-502001 వద్ద గల ఇ.నం.6-5-92/5 కలిగిన భూమి మరియు భవనము గాగల ఆస్తి యావత్తు. భూమి యొక్క విస్తీర్ణం సుమారుగా 120 చదరపు గజాలు మరియు భవనం యొక్క విస్తీర్ణం 1080 చ.అ.లు. **సరిహద్దులు: ఉత్తరం:** 4 సిరి తరువాత ఇ.నం.6-5-92/1, **దక్షిణం:** 4 సిరి తరువాత ఇ.నం.6-5-92/1,2, **తూర్పు:** తలాబ్ (కొలను), **పశ్చిమం:** రోడ్డు.
ఆస్తిపై ఇతర ఋణభారాలు ఏవీ లేవు.
విక్రయానికి సంబంధించిన వివరాలు, షరతులు మరియు నిబంధనల కోసం దయచేసి కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధికారిక వెబ్‌సైట్: (https://www.canfinhomes.com/SearchAuction.aspx) వద్ద సందర్శించగలరు.
ఇ-వేలంలో పాల్గొనేందుకు దయచేసి **www.bankeauctionwizard.com** లింక్ వద్ద సందర్శించగలరు.
తేది: 26-10-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: సంగారెడ్డి కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank
బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హెసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.
ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.
బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	పల్లం నరేశ్ /అమనగంటి విజయలక్ష్మి/ LBHYD00005965913	ఆస్తి యొక్క విస్తీర్ణం: - భూమి యొక్క మొత్తం, మొత్తం విస్తీర్ణం : 4191.12 చ.గజాలు లేదా 3504.30 చ.మీటర్లకు సమానం, సర్వే నెంబర్లు : 147/బి, 147/బి1, 147/బి2 & 147/బి3, బడేపల్లి గ్రామం వద్ద ఉన్నది, జడ్చెర్ల మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, మరియు **సరిహద్దులు ఈ విధంగా :-** ఉత్తరం: 20-0" వెడల్పు రోడ్, దక్షిణం :40'-0" వెడల్పు రోడ్, తూర్పు : 25'-0" వెడల్పు రోడ్, పడమర: ఇతరుల యొక్క ప్లాట్., షెడ్యూల్-బి:- పాక్షికంగా పూర్తయిన ఫ్లాట్ నెం.104, ఫ్లాట్ కలిగియున్న విస్తీర్ణం : 1548.00 చ.అడుగులు, మొదటి అంతస్తు పైన, అవిభాజ్య భూమిలో వాటా 60.56 చ.గజాలతోపాటు, 4191.12 చ.గజాల నుంచి, "టిఎస్ఎన్ఆర్ హరినివాసం" లో, బడేపల్లి, ఆస్తి యొక్క సరిహద్దులు:- ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం :ఓపెన్ టు స్కై, తూర్పు :ఓపెన్ టు స్కై, పడమర: 6'-6" వెడల్పు కారిడార్., / లాంఛనప్రాయ స్వాధీనత: 21-10-2024.	23/01/2024 Rs. 30,90,410.00/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.
తేది : అక్టోబర్ 25, 2024
ప్రదేశం : హైదరాబాద్
నిజాయితీగా, అధీకృత సంతకందారు,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

MOSCHIP TECHNOLOGIES LIMITED
CIN: L31909TG1999PLC032184
Regd Office : 7th Floor, "My Home Twitza", Hyderabad Knowledge City, Hyderabad - 500081. Tel: +91 40 66229292
email: investorrelations@moschip.com website:https://moschip.com

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక

రూపాయలు లక్షల్లో, ఇపిఎస్ మినహాయించి

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్ధ సంవత్సరం		ముగిసిన సంవత్సరానికి
	30-Sep-24 ఆడిట్‌చేయనివి	30-Jun-24 ఆడిట్‌చేయనివి	30-Sep-23 ఆడిట్‌చేయనివి	30-Sep-24 ఆడిట్‌చేయనివి	30-Sep-23 ఆడిట్‌చేయనివి	31-Mar-24 ఆడిట్‌చేసినవి
పూర్తి ఆదాయం	12,663.14	8,185.19	7,269.73	20,848.33	13,136.69	29,714.97
కాలవ్యవధి/ సంవత్సరం కొరకు నికర లాభం/ (నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంలకు ముందు)	973.17	410.47	396.09	1,383.64	727.20	1,132.65
కాలవ్యవధి/ సంవత్సరం కొరకు నికర లాభం/ (నష్టం) (పన్నుకు ముందు మరియు మినహాయింపుగల ఐటెంల తరువాత)	973.17	410.47	396.09	1,383.64	727.20	1,132.65
కాలవ్యవధి/ సంవత్సరం కొరకు నికర నికర లాభం/ (నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంల తరువాత)	973.15	398.26	362.57	1,371.41	683.20	988.44
కాలవ్యవధి/ సంవత్సరం కొరకు పూర్తి సమగ్ర ఆదాయం/ (నష్టం) (కాలవ్యవధి/సంవత్సరం కొరకు కంప్రైసింగ్ నికర లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర నష్టం (పన్ను తరువాత))	896.61	373.76	290.02	1,270.37	610.23	728.22
ఈక్విటీ వాటా మూలధనం	3,790.90	3,780.25	3,591.23	3,790.90	3,591.23	3,758.77
ఇతర ఈక్విటీ (రివాల్యూషన్ రిజర్వు మినహాయించి)	25,518.72	24,183.27	17,001.18	25,518.72	17,001.18	23,184.15
వాటా ఒక్కింటికి రాబడి (ఇపిఎస్)		వార్షికం కానిది				వార్షికంగా
వాటా ఒక్కింటికి ప్రాథమిక రాబడి రూ.2/- చొప్పున	0.51	0.21	0.20	0.73	0.39	0.55
వాటా ఒక్కింటికి డైల్యూటెడ్ రాబడి రూ.2/- చొప్పున	0.49	0.20	0.19	0.69	0.36	0.52

స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క కీ నెంబర్లు

పూర్తి మొత్తాలు లక్షల్లో

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్ధ సంవత్సరం		ముగిసిన సంవత్సరానికి
	30-Sep-24 ఆడిట్‌చేయనివి	30-Jun-24 ఆడిట్‌చేయనివి	30-Sep-23 ఆడిట్‌చేయనివి	30-Sep-24 ఆడిట్‌చేయనివి	30-Sep-23 ఆడిట్‌చేయనివి	31-Mar-24 ఆడిట్‌చేసినవి
పూర్తి ఆదాయం	10,601.94	6,278.43	5,398.05	16,880.37	10,277.19	22,605.42
కాలవ్యవధి/ సంవత్సరం కొరకు నికర లాభం/ (నష్టం) (పన్నుకు ముందు మరియు మినహాయింపు ఐటెంలకు ముందు)	753.72	347.80	346.38	1,101.52	562.78	621.92
కాలవ్యవధి/ సంవత్సరానికి కొరకు నికర లాభం/ (నష్టం) (పన్ను మరియు మినహాయింపు ఐటెంల తరువాత)	753.72	347.80	346.38	1,101.52	562.78	621.92

1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేసిన 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల సారాంశం పై విధంగా ఉన్నవి. ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ వెబ్‌సైట్: www.moschip.com మరియు బిఎస్ఇ వెబ్‌సైట్లు వద్ద అందుబాటులో ఉంటాయి. (స్క్రిప్ కోడ్ 532407).
2) సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా("సెబీ") ద్వారా జారీచేయబడిన మార్గదర్శకాలు మరియు ఇండియాలో సాధారణంగా అమలు చేయు ఇతర అకౌంటింగ్ ప్రిన్సిపుల్స్, దాని క్రింద సంబంధిత రూల్స్‌తో చదువగల కంపెనీల చట్టం, 2013 ("చట్టం")లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించినట్లుగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఎఎస్)తో అనుసరించి ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి.
3) 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసుచేయబడినవి మరియు 24 అక్టోబర్, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వార